జగనన్న ఇంటి నిర్మాణానికి రూ.ఐదు లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర - కె.కోటపాడు: జగనన్న ఇంటి నిర్మాణానికి అందిస్తున్న రూ.1,80,000 ఏ మూలకు సరిపోవని, ఐదు లక్షల రూపాయలు అందించాలని మండల సీపీఐ కార్యదర్శి గొర్లే దేముదు బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం మర్రివలస గ్రామంలో ఈనెల 22న విజయవాడలో నిర్వహిస్తున్న మహా ధర్నా పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడంలో ఘోరంగా సీఎం విఫలమయ్యారని అన్నారు. అలాగే టిడ్కో ఇల్లు గత ప్రభుత్వంలో 90% పూర్తయినా నేటికీ కూడా టిడ్కో లబ్ధిదారులకు ఇవ్వకుండా కాలయాపన చేయడం భావ్యం కాదన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి అప్పలనాయుడు, ఇల్లాకు రాము, పొంతపల్లి రామారావు, సీమసిరి సూర్యనారాయణ, రామ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో గిరిజనులకు మొండిచేయి

ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొట్టడం రాజబాబు

విశాలాంధ్ర - జీకేవీధి: కేంద్ర బడ్జెట్‌లో గిరిజనులకు మోడి ప్రభుత్వం మొండిచేయి చూపించిందని ఏపి గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొట్టడం రాజబాబు మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వార్షక బడ్జెట్‌లో గిరిజనులకు కేటాయింపులలో పూర్తిగా తగ్గించారని, గిరిజనులకు అత్యధికంగా ఉపయోగపడే ఉపాధి హామీ పథకంలో 33వ శాతం కోత విధించడం వల్ల గిరిజనులకు తీవ్ర నష్టం జరుగుతుందని, ఉపాధి హామీ పథకంలో కోత విధించడం వల్ల గ్రామీణ ప్రజలు ఆర్థికంగా దెబ్బతింటారని అన్నారు.

క్యాట్ ఒలింపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - కొమ్మాది: మధురవాడ బక్కన్నపాలెం రోడ్‌లో ఉన్న శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు జాతీయ స్థాయిలో జరిగిన క్యాట్ ఒలింపియాడ్(నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్) సెకండ్ లెవెల్‌లో 68 మంది విద్యార్థులు తమ సత్తాను చాటారు. ఇందులో ఏడుగురు విద్యార్థులు మెడల్స్‌తో పాటు నగదు బహుమతి, 49 మంది విద్యార్థులు మెడల్స్, సర్టిఫికెట్స్, 12 మంది విద్యార్థులు సర్టిఫికెట్స్ గెలుచుకున్నారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ సందీప్, శ్రీ చైతన్య పాఠశాలల రీజినల్ ఇన్చార్జ్ అహ్మద్ అలీ, ఉత్తరాంధ్ర శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సురేష్, వైస్ ప్రిన్సిపల్ ఉమామహేశ్వరరావు, డీన్ ఢిల్లేశ్వరరావు, సి-బ్యాచ్ ఇన్చార్జ్ జగదీష్, ఒలింపియాడ్ ఇన్చార్జ్ నీలిమ అభినందించారు.

రూ.43.3 లక్షల పనులకు శంఖుస్థాపన

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 91వ వార్డు పాత గోపాలపట్నంలో సుమారు రూ.8.30, అదేవిధంగా 92వ వార్డు గోపాలపట్నం పెట్రోల్ బంక్ దగ్గర 35 లక్షల నిధులతో బంక్ జంక్షన్ డెవలప్మెంట్ పనులకు పశ్చిమ నియోజకవర్గం సమన్వ యకర్త ఆడారి ఆనంద్ కుమార్, జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహ రా భాస్కరరావు శంకుస్థాపన చేశారు. మంచినీటి బోరును ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీని వాసరావు, 92వ అధ్యక్షులు జి.అప్పలస్వామి నాయుడు, గేదెల ముర ళీకృష్ణ, నమ్మి శ్రీను, పొట్నూరి శంకర్రావు, బెహరా సుభాకరరావు, కన్వీనర్లు ఒ.అప్పలరాజు, బి.వెంకటరావు, ఉష, పసుపురెడ్డి రమణ, హెచ్ఆర్పి లావణ్య, నరసయ్యమ్మ, ఊటపల్లి గోవిందు, కోరాడ శ్రీను, ఎలమంచిలి రమణ, గొలగాని రాజు, కరణం కనకరాజు, రాము, కంపర రామకృష్ణ, కడితి రాజు పాల్గొన్నారు.

గిరిజనేతరుల అక్రమ కట్టడాలపై ఫిర్యాదు

విశాలాంధ్ర - హుకుంపేట: మండల కేంద్రంలో 1/70 చట్టానికి వ్యతిరేకంగా విచ్చల విడిగా గిరిజన నేతరులు అక్రమ కట్టడాలు, బినా మీలు నిర్మించిన ఇల్లు, షాపులపై చర్యలు తీసుకోవాలని అఖిలపక్షం నాయకులు సబ్ కలెక్టర్ వి.అభిషేక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శర్మకు శుక్రవారం గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. హుకుంపేట మండల కేంద్రంలో గిరిజన నిరుద్యోగ యువతకు, వారి చేతి నైపుణ్యతను బట్టి, షాపులు పెట్టుకోవడానికి స్థలాలు కేటాయిస్తూ, నిర్మించుకొ నుటకు బ్యాంక్ రుణాలు ఇవ్వాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్షం నేతలు వైస్ ఎంపీపీ ఎస్.కొండలరావు, తడిగిరి సర్పంచ్ పి.రంజిత్ కుమార్, వైసీపీ మండల నాయకులు సాంబన్న, టీడీపీ నాయకులు లక్ష్మయ్య, ఎంపీటీసీలు బాలకృష్ణ, జనసేన మండల నాయకులు రాజు, సీపీఎం, గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులతో అసత్యాలు పలికించడం తగునా

విశాలాంధ్ర - పెదబయలు: ఆశ్రమాల్లో విద్యార్థులు సమస్యలతో బాధపడడం వాస్తవమని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మా పృథ్వీరాజ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సెలవుల తర్వాత మెనూ సక్రమంగా అమలు చేయకపోవడం వాస్తవమేనని విద్యార్థుల చేత అబద్దాలు చెప్పించడం తగదన్నారు. అధికారులు అసత్యాలు మాట్లాడించిన తర్వాత అదే విద్యార్థులు తమతో ఏ విధంగా నిజం చెప్పారో స్వయానా వీడియో వుందని అన్నారు. భోజనం చేయాలంటే రోజుకు మూడు పూటలా కంచాలు పట్టుకొని మరో పాఠశాలకు వెళ్లాల్సిన దౌర్భాగ్య పరిస్థితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మండల సచివాలయ కన్వీనర్‌గా రాజాన విజయ్

విశాలాంధ్ర - అచ్యుతాపురం: మండల సచివాలయ కన్వీనర్‌గా దిబ్బపాలెం వైస్ సర్పంచ్ రాజాన విజయ్ కుమార్‌ను యలమంచిలి ఎమ్మెల్యే యు.వి.రమణ మూర్తి రాజు నియమించారు. శుక్రవారం స్థానిక మండల కాంప్లెక్స్ ఆవరణలో నిర్వహించిన సచివాలయ వలంటీర్లకు, కన్వీనర్లు, గృహ సారధుల మండల స్థాయి శిక్షణా కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ అబ్జర్వర్ రొంగలి జగన్నాథం, మాజీ డిసిసిబి చైర్మెన్ యు.సుకుమారవర్మ, మండలస్థాయి నాయకులు, సర్పంచ్‌లు, ఎమ్‌పిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజనులకు రగ్గుల వితరణ

విశాలాంధ్ర - చింతపల్లి: శీతాకాలంలో నిరుపేద గిరిజన కుటుంబాలకు రగ్గులు వితరణగా ఇవ్వడం తమకెంతో సంతోషంగా ఉందని ఆంధ్రా కశ్మీర్ లంబసింగి సర్పంచ్ కొర్రా శాంతి కుమారి, ఎంపీటీసీ సభ్యురాలు నాగమణి, మాజీ సర్పంచ్ రఘునాథ్, వైసీపీ నాయకుడు నూకరాజు అన్నారు. శుక్రవారం వుయ్ కేర్ ఫౌండేషన్ వారు లంబ సింగి పంచాయతీలోని జల్లూరు మెట్ట, వాడగెడ్డ, చీకటిమా మిడి, జలగల గెడ్డ, తదితర గ్రామాలలో సమారు 180 మంది నిరుపేద గిరిజనులకు రగ్గులు వితరణగా అందిం చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా చెక్కు అందజేత

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం గంభీరం గ్రామపంచాయతీకి చెందిన బొట్ట కనక రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన భార్య బొట్ట రాధాకు వైఎస్సార్ బీమా లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బోట్ట ధనలక్ష్మి రామకృష్ణ, మాజీ సర్పంచులు భోయి రమణ, వానపల్లి ముత్యాలరావు, ఉప సర్పంచ్ శ్రీను, గ్రామ పెద్దలు రాజు నాయుడు, వలంటీర్ శరణ్య పాల్గొన్నారు.

డ్వాక్రా రుణాలపై ఆడిట్

విశాలాంధ్ర - మాకవరపాలెం: మండలంలో డ్వాక్రా సభ్యులు తీసుకున్న రుణాలపై ఆడిట్ నిర్వహిస్తున్నట్టు వెలుగు ఏపీఎం చినబాబు తెలిపారు. పెద్దిపాలెం, గిడుతూరు, ఎరకన్నపాలెం, జెడ్.గంగవరం, దుంగలవానిపాలెం గ్రామాల్లో డ్వాక్రా సభ్యులు తీసుకున్న రుణాలపై ఆడిట్ చేస్తున్నామన్నారు. మండలంలో ఉన్న అన్ని గ్రూపుల సభ్యులు తీసుకున్న రుణాలపై ఆడిట్ నిర్వహిస్తామన్నారు.

ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా సురేష్ నాయుడు

విశాలాంధ్ర - కశింకోట: కశింకోట తహశీల్దార్ బి.సుధాకర్ సస్పెండ్ అవడంతో ఆ స్థానంలో డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేస్తున్న సురేష్ నాయుడుని ఇన్‌చార్జి తహశీల్దార్‌గా నియమిస్తూ కలెక్టర్ ఆఫీస్ నుండి గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈయన గతంలో చోడవరంలో డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహించి బదిలీపై కశింకోట డిప్యూటీ తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టి 8 నెలలు కావస్తుంది. ప్రస్తుతం ఇన్చార్జి తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.

కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర - పరవాడ: ఉపాధి హామీ కార్మికులకు తక్షణమే వేతన బకాయిలు చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. పరవాడ పని ప్రదేశంలో ఉపాధి కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా

గనిశెట్టి మాట్లాడుతూ గత మూడు నెలలుగా మండలంలోని కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం విచారకరమన్నారు. వెంటనే వేతనాలు చెల్లించడానికి జిల్లా అధికా రులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో కార్మికులు రొంగలి రవణమ్మ, గండి లక్ష్మి, బి.సన్యాసమ్మ, వర్రి కుమారి, ఊర్మిళ, వరలక్ష్మి, వి.వరలక్ష్మి, బి.నందిని పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆడారి పరామర్శ

విశాలాంధ్ర - మల్కాపురం: స్థానిక 40వ వార్డు పరిధి ఏకేసీ కాలనీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వార్డు ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అప్పలనాయుడు (40) గత నెలలో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త, విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో కలి దండి బద్రీనాథ్, పివి సురేష్, మహేష్, అశోక్, శ్యామ్, బాల కృష్ణ, తాతబాబు, కృష్ణ హరి, సతీష్, గవరరాజు, వెంక టేష్, కామేష్, శివాజీ, బైరాగిరామనాయుడు, రమేష్ పాల్గొన్నారు.

శివలింగాన్ని తొలగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - రావికమతం: అశాస్త్రీయంగా కళ్యాణపులోవ పోతురాజు బాబు ఆలయంలో శివలింగాన్ని తొలగించిన ఎండోమెంట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని, తిరిగి పాత విగ్రహాలనే నిర్మించాలని, లేకుంటే ప్రజా ఉద్యమం చేపడతామని చోడ వరం మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.రాజు హెచ్చరించారు.



శుక్రవారం ఆయన కళ్యాణపులోవ పోతురాజు ఆలయాన్ని సందర్శించి మాట్లాడారు. అభివృద్ధి పేరుతో హిందూ సాంప్రదాయాన్ని మంట కలిపి, వ్యక్తుల ప్రచారం కోసం అశాస్త్రీయంగా శివలింగాన్ని తొలగించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు, నియోజవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి పివిఎస్ఎన్ రాజు, టీడీపీ మండల అధ్యక్షుడు రాజాన కొండ నాయుడు పాల్గొన్నారు.

ఏక్యూజే కళాశాలలో విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - భీమిలి: ఏక్యూజే కళాశాలలో విద్యార్థులకు ఇంట లెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ మీద సెమినార్ నిర్వహించారు. ఎం.వరమేష్ దేవెల్లా అధ్యక్షత వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు పేటెంట్స్, ట్రేడ్ మార్కుల ప్రాముఖ్యత వాటిని ఏ విధంగా ప్రభుత్వంనందు రిజిస్టర్ చేయించుకోవాలో వివ రించారు. ప్రస్తుతం యువతలో సృజనాత్మకత, పరిశోధనా గుణం తదితరాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కళా శాలల డైరెక్టర్ డాక్టర్ పి.సుధారాణి, బోధనా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య విలువల పత్రిక విశాలాంధ్ర

విశాలాంధ్ర - పెందుర్తి: ఏడు దశాబ్దాలుగా ప్రజాస్వామ్య విలువలతో నడుస్తున్న పత్రిక విశాలాంధ్ర అని జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముదు కొనియాడారు. సుజాతనగర్ కూడలిలో విశాలాంధ్ర సంచార గ్రంథాలయాన్ని శుక్రవారం ఉదయం ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను పరిశీలించి అచ్చెరువొందారు. విద్య, విజ్ఞానం, కమ్యూనిజం, చరిత్ర, సాహిత్యం, ఆధ్యాత్మికం ఇలా అన్ని రకాల, అన్ని వర్గాలకు చెందిన పుస్తకాలు ఒకేచోట అందుబాటులో ఉంచడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కొన్ని విలువైన పుస్తకాలను కొనుగోలు చేసి విశాలాంధ్ర సంచార గ్రంథాలయాన్ని ఆయన ప్రోత్సహించారు. కార్యక్రమంలో వైసీపీ యూత్ లీడర్ చిప్పల చందు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు వై.రాంబాబు, ఈశ్వర్, శ్రీరామ్, గ్రంథాలయం అధికారి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన డిప్యూటీ సీఎం బూడి

విశాలాంధ్ర - వి.మాడుగుల: మండలంలోని సత్యవరం సచివాలయం పరిధిలో గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖా మంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొని 503 సంక్షేమ పథకాల బుక్లెట్‌లను అందజేశారు. 17.34 లక్షల రూపాయలతో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నాడు-నేడు ద్వారా ఆధునీకరించిన తరగతి గదులను ఆయన ప్రారంభించారు. దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి నూతన విగ్రహాన్ని, 40 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన నూతన సచివాలయం భవనాన్ని, 21.80 లక్షల రూపా యలతో ఏర్పాటు చేసిన నూతన రైతు భరోసా కేంద్ర భవనాన్ని, డా.వై.యస్.ఆర్. సంచార పశు ఆరోగ్య సేవా వాహనాన్ని, 42 లక్షల రూపాయలతో గ్రామంలోని 503 గృహాలకు ఏర్పాటు చేసిన మంచి నీటి కొళా యిలను ప్రారంభించారు. మోదమాంబ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసారు. ప్రమాదానికి గురైన లైన్‌మెన్ రమేష్ కుటుంబాన్ని పలకరించి తనవంతు తగిన సహాయం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ, మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

యస్.రాయవరం ఎంపీపీగా కోన లోవలక్ష్మి ఏకగ్రీవం

విశాలాంధ్ర - యస్.రాయవరం: యస్.రాయవరం మండల పరిషత్ అధ్యక్ష ఎన్నిక ఏకగ్రీవమైంది. ఎంపీపీ పదవికి బొలిశెట్టి శారదాకుమారి రాజీనామా చేయడం వల్ల ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో ఎన్నికల అధికారి డీఆర్డీఏ పీడీ లక్ష్మీపతి ఎంపీపీ ఎన్నిక నిర్వహించగా ఎంపీపీ అభ్యర్థిగా పెనుగొల్లు ఎంపిటిసి కోన లోవ లక్ష్మిని చిన్నగుమ్మ లూరు ఎంపీటీసీ బొలిశెట్టి శారదాకుమారి ప్రతిపాదించారు. యస్.రాయవరం 1 ఎంపిటిసి బైపా శ్రీనివాసరావు బలపరిచారు. దీంతో ఎవరూ పోటీ లేకపోవడంతో లోవ లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం ఆమె చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ఎన్నికకు టీడీపీకి చెందిన ముగ్గురు ఎంపీటీసీ సభ్యులు, వైసీపీకి చెందిన ఒక ఎంపీటీసీ హాజరు కాలేదు. జనసేన ఎంపీటీసీ మాధవ్ హాజరయ్యారు. అనంతరం నూతన ఎంపీపీని పాయకరావుపేట నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, వైసీపీ కోశాధికారి బొలిశెట్టి గోవిందరావు, మాజీ ఎంపీపీ శారదాకుమారి, జెడ్పీటీసీ కాకర దేవి, మండల వైసీపీ కన్వీనర్ కొణతాల శ్రీనివాసరావు తదితరులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామచంద్రమూర్తి, వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా గీతంలో "షోర్ ఫెస్ట్ -23"

విశాలాంధ్ర - మధురవాడ: యువతలో ప్రతిభను మెలికి తీయడానికి, వివిధ ప్రాంతాల సంస్కృతి సంప్రదాయాలను, కళారూపాలను తెలుసుకోవడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న "షోర్‌ఫెస్ట్-23" శుక్రవారం విశ్వవిద్యాలయం ఆవరణలో అట్టహాసంగా ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి దాదాపు 4 వేల మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

వివిధ సంప్రదాయ దుస్తులలో పెద్దఎత్తున హాజరైన విద్యార్థులు కేరింతల మధ్య గీతం ప్రాంగణం పండగ వాతావరణాన్ని సంతరించుకుంది. షోర్ ఫెస్ట్‌ను వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రో-వైస్ ఛాన్సలర్స్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, స్టూడెంట్ లైఫ్ డిప్యూటీ డైరక్టర్ రాహుల్‌సింగ్, స్పోర్ట్స్ డైరక్టర్ అరుణ్‌కార్తిక్ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతోనే పేదలకు ఆర్థిక భరోసా

విశాలాంధ్ర - యలమంచిలి: సంక్షేమ పథకాల ద్వారా పేదలకు ఆర్థిక భరోసా చేకూరుతోందని ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు అన్నారు. శుక్రవారం యలమంచిలి పట్టణ మున్సిపాలిటీ తులసీ నగర్, జలాల వీధులలో గడప-గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. టిడ్కో గృహాలకు సంబంధించి అనర్హులుగా గుర్తించిన వారికి ఇప్పటివరకు వారు కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వలేదని మొర పెట్టుకోవడంతో చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్‌కి సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో నూతనంగా నియామకమైన 6 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ సుకుమార్ వర్మ, మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, మున్సిపల్ చైర్మన్ పిల్లా రమాకుమారి, ఎంపిపి బోదెపు గోవింద్, వైస్ ఛైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, అర్రెపు గుప్తా, కౌన్సిలర్లు మరిసీశ్వర్రావు, సత్తిబాబు, వెంకట్, సంతోష్, వైసీపీ పట్టణ, రూరల్ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్యదొర, కె.త్రినాధ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీధర్, వైసిపి నాయకులు సేనాపతి రాము, పిల్లా త్రినాధ్, శివ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బెల్లం మార్కెట్ యార్డ్ పరిశీలన

విశాలాంధ్రం - అనకాపల్లి: స్థానిక ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ యార్డ్‌ను శుక్రవారం రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్ రాహుల్ పాండే పరిశీలించారు. ముందుగా మీటింగ్ హాల్లో అధికారులతో సమావేశమయ్యారు. ఆయనను మార్కెట్ కమిటీ చైర్మన్ పలకా యశోదా రవి ఘనంగా సత్కరించారు. అనంతరం యార్డులలో ఉన్న బెల్లం బ్లాక్‌లను ఆయన పరిశీలించారు. ఆయనకు బెల్లం వర్తకులు, కొలగార్లు, కళాశాలు బెల్లం మార్కెట్ సమస్యలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లం రైతులకు మద్దతు ధర వచ్చే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో చర్చిస్తానని తెలిపారు.

కమిషనర్‌కు మార్కెట్ పాలకవర్గం తరఫున చైర్మన్ పలకా యశోద రవి దంపతులు బెల్లం దిమ్మను బహుకరించారు. ఆయన వెంట రీజనల్ జాయింట్ డైరెక్టర్ మార్కెటింగ్ సుధాకర్, డిప్యూటీ డైరెక్టర్ మార్కెటింగ్ ఎర్రన్న, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోటయ్య, డీఈ కెనడి, డిస్ట్రిక్ట్ మేనేజర్ మార్కెట్ అరుణ, రవి కిరణ్, యాడ్ సెక్రెటరీ శకుంతల, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమం సుపరిపాలన చంద్రబాబుతోనే సాధ్యం



విశాలాంధ్ర - అరకులోయ: సంక్షేమం సుపరి పాలన చంద్రబాబుతోనే సాధ్యమని అరకు నియోజక వర్గ పరిశీలకులు ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు అన్నారు. మండల కేంద్రంలోని అక్షయ్ ఇన్ కన్వెన్షన్ హాల్లో టీడీపీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ విధి విధానాలు, స్థితిగతులు పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమిష్టి కృషితో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని ఎదుర్కోవడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అరకు నియోజకవర్గం ఇన్చార్జి కిడారి శ్రావణ్ కుమార్, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు సివేరి దొన్ను దొర, మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు సివేరి అబ్రహం, మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి బాబురావు, అరకు పార్లమెంట్ కోశాధికారి వంతాల నాగేశ్వరరావు, సర్పంచ్‌లు పెట్టెలి దాసుబాబు, పాంగి పాండురంగా, శెట్టి లక్ష్మణ్, బాకురు వెంకటరమణ, కమిడి సుబ్బారావు, తులసిరావు, బోయిన పొత్తి పాల్గొన్నారు.

అప్పన్నకు వైభవంగా ఆర్జిత సేవలు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి ఆర్జిత సేవలు ఘనంగా జరిగాయి. అర్చకులు, వేదపండితులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. పిదప పెరుమాళ్‌ను గోవింద రాజు స్వామిగా సర్వాంగ సుందరంగా అలంకరించి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ నిత్య కళ్యాణం, గురుడ సేవ, నిత్య కళ్యాణం వైభవంగా నిర్వహించారు.

పాఠశాలలను డీఈఓ తనిఖీ

విశాలాంధ్ర - పద్మనాభం: మండలం పొంద్రంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారిణి చంద్రకళ, జిల్లా విద్యా శిక్షణా సంస్థ అధ్యాపకుడు గొట్టేటి రవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు తరగతి గదులు అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల స్థాయి, అభివృద్ధి చేయడానికి పూర్తిగా సమయాన్ని, శ్రమను వెచ్చించి పనిచేయాలని ఉద్బోధించారు. ఎనిమిదవ తరగతి విద్యార్థుల బైజూస్ ట్యాబులలో విద్యార్థుల అభ్యసన వినియోగాన్ని అప్లోడ్ చేయకపోవడంపై ఆమె ఆగ్రహించారు. తక్షణం అప్డేట్ చేయాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశిం చారు. సమ్మేటివ్ పరీక్షల ప్రశ్నాపత్రాలను మూల్యాంకనం చేసిన పిదప వాటి సరైన సమాధానాలను నల్లబల్లపై రాసి విద్యార్థులు చేసిన పొరపాట్లను, తప్పులను విద్యార్థులచే సరి చేయించకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుడు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విలువైన భూములను దారాదత్తం చేయొద్దు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ముడసర్లోవ భూము లను "పిపిపి" పేరుతో ప్రైవేట్ వారికి కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ పార్క్ మెయిన్ గేట్ వద్ద టీడీపీ శ్రేణులు ఆందోళన చేపట్టారు. తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి, మాజీ ఎమ్మెల్యేలు వల్లా శ్రీనివాస్, గండి బాబ్జి, భీమిలి టీడీపీ ఇన్చార్జ్ రాజబాబులు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే పార్క్‌ని ప్రయివేట్‌పరం చేయడం దారుణం అన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో టీడీపీ అధికారంలోకి రాగానే రద్దు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, చిక్కల విజయ్, రాష్ట్ర పార్టీ నాయకులు ఒమ్మి సన్యాసిరావు, గంట నూకరాజు, కార్పొరేటర్లు గొలగాని వీరా రావు, మద్దిల రామ లక్ష్మీ, రాజశేఖర్, జిల్లా నాయకులు బైరెడ్డి పోతన రెడ్డి, ఓమ్మి పోలరావ్, ఓమ్మి అప్పారావు పాల్గొన్నారు.

మండల పరిషత్ ద్వితీయ ఉపాధ్యక్షుడుగా పల్లెల

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండల పరిషత్ ద్వితీయ ఉపాధ్యక్షుడుగా మండలంలోని ఎస్.నర్సాపురం ఎంపీటీసీ పల్లెల మణికంఠ స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల పరిషత్ ద్వితీయ ఉపాధ్యక్షుడుగా ఉన్న కోడా నల్లబ్బాయి మృతి చెందడంతో ఎన్నిక అనివార్యమైంది. మొత్తం 27ఎంపీటీసీలకు గాను ఒకరు మృతి చెందగా, 18 మంది మాత్రమే ఎన్నికకు హాజరయ్యారు. పల్లెల మణికంఠ స్వామి ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. పల్లెల మణికంఠ స్వామి అభ్యర్థిత్వాన్ని నామవరం ఎంపీటీసీ, ప్రస్తుత ఎంపీపీ ఇసరపు పార్వతి, పాల్తేరు-2 ఎంపీటీసీ ఇసరపు సత్యనారాయణలు బలబరిచారు. ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి సీహెచ్ లచ్చన్న వైఎస్ ఎంపీపీ-2గా పల్లెల మణికంఠ స్వామి ఎన్నికైనట్లు ప్రకటించి, ధృవీకరణ పత్రం అందజేశారు. స్థానిక స్త్రీశక్తి భవనంలో జరిదగిన కార్యక్రమంలో ఎంపీడీఓ సాంబశివరావుతోపాటు సిబ్బంది, ఎంపీటీసీలు పూలమాలలు, శాలువాలు వేసి మణికంఠ స్వామిని అభినందించారు.

నాడు-నేడు పనులు ప్రారంభం

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండలంలో గల దారెల పంచాయతీ చీవుకుచింత గ్రామంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, స్థానిక ఎంపీటీసీ, మండల వైసీపీ అధ్యక్షులు పాంగి మల్లికార్జునరవులు 34 లక్షల రూపాయలతో నాడు నేడు పాఠశాల, బోరు బావి పనులను శుక్రవారం కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. చిన్నపిల్లల భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకొని గిరిజన గ్రామాల్లో విద్యార్థులు విద్యనభ్యసించడానికి ఇబ్బంది కాకూడదని ప్రతి గ్రామంలో నాడు నేడు నిధులను కేటాయించి పాఠశాల భవన నిర్మాణ పనులు చేపడుతున్నారని అన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు కళ్ళు తెరిచి వైసీపీ ప్రభుత్వం హయంలో జరుగుతున్న అభివృద్ధిని చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బలక్ష్మి, పులి రాజు, జయదేవ్, గ్రామస్తులు మండి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌గా సుమర్ల సూరిబాబు

విశాలాంధ్ర - కొయ్యూరు: వైసీపీ సీనియర్ నేత మాజీ సర్పంచ్ సుమర్ల సూరిబాబును పీఏసీఎస్ చైర్మన్ పదవి వరించింది. కొయ్యూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా బూదరాళ్ల గ్రామానికి చెందిన సుమర్ల సూరిబాబును నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. తనపై నమ్మకంతో చైర్మన్ పదవికి ఎంపిక చేసిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ఆంజనేయ స్వామి తీర్థం

విశాలాంధ్ర-యలమంచిలి రూరల్: రామరాయుడుపాలెం గ్రామంలో శనివారం ఆంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు కౌన్సిలర్ సుంకర మరిణీశ్వరరావు, గ్రామ పెద్దలు తెలిపారు. ఈ తీర్థ మహోత్సవం సందర్భంగా గ్రామంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఫైనల్స్‌కి చేరుకున్న టీమ్‌లకు శనివారం పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేయనున్నట్టు తెలియజేశారు. అదే విధంగా గ్రామంలో స్వామి వారి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నారు.

ఏజెన్సీకి ఆరు ఇంటర్ పరీక్షా కేంద్రాలు

విశాలాంధ్ర -పాడేరు : పాడేరు రెవెన్యూ డివిజన్కు కొత్తగా ఆరు ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాల క్రిష్ణ చొరవతో ఇంటర్మీ డియట్ పరీక్షాలు కేంద్రాలు మంజూరయ్యాయి. సీలేరు, జి కే వీధి, కొయ్యూరు, చింతపల్లి, ముంచింగుట్టు, అనంతగిరి మండలాల్లో కొత్తగా ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలు మంజూరయ్యాయి.

అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు

విశాలాంధ్ర - హుకుంపేట: గిరినులు, గిరిజన నేతరులు ప్రభుత్వ స్థలాలుపై అక్రమ దుఖణాలు, గృహాలు నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు ఉంటయని మండల తహసిల్దార్ రాజలక్ష్మి ఆదేశాల మేరకు శుక్రవారం బోర్డులు ఏర్పాటు చేసారు. ఈ బోర్డులపై స్థాయి అధికారుల ఆదేశాలు మేరకు ఆర్ఐ రంగారావు, విఆర్వో కొండబాబు, సిబ్బంది ప్రభుత్వ స్థలాలు వద్ద నిర్మాణాలు చేపట్టే స్థలాల్లో హెచ్చరిక బోర్డులు పాతిపెట్టారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

డయల్ యువర్ సీపీకి 20 ఫిర్యాదులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నగర పోలీస్ కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్ నగర ప్రజలకు అందుబాటులో తమ ఫిర్యాదులు నేరుగా తెలియ జేసే అవకాశం కల్పించారు. అందులో భాగంగా డయల్ యువర్ పోలీస్ కమిషనర్ కార్యక్రమాన్ని శుక్రవారం కమిషనరేట్‌లో నిర్వహించారు. నగర పోలీసు కమిషనర్ 0891-2523408 నంబరు ద్వారా అందుబాటులో ఉండి 20 మంది కాలర్స్ తో ఫోన్ మాట్లాడి, తమ సమస్యలను తెలుసుకొని, సంబంధిత అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జి.నాగన్న, డిసిపి (క్రైమ్), కె.ఆనంద రెడ్డి, డీసీపీ-2, డి.గంగాధరం, ఏడీసీపీ (ఎస్.బి), ఎం.ఆర్.కె.రాజు, ఏడీసీపీ (అడ్మిన్) పాల్గొన్నారు.

జీ-20 సదస్సు ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం: మార్చి 28,29, 30 తేదీల్లో విశాఖలో జరగబోవు జీ -20 సదస్సుకు గావించవలసిన ఏర్పాట్ల పై మున్సిపల్ ఎడ్మినిస్ట్రేషన్ యండ్ అర్బన్ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, వై.శ్రీలక్ష్మి జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున తో కలిసి శుక్రవారం సాయంత్రం హెూటల్ రాడిసన్ బ్లూ నందు సమీక్ష చేశారు. హెూటల్ లో ఉన్న సౌకర్యాలను ఆమె జిల్లా అధికారులతో కలిసి పరిశీలన చేశారు. నిర్వహణ, ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచ నలు చేశారు. జిల్లాలో గల పర్యాటక ప్రాంతాల వివరాలను జిల్లా టూరిజం అధికారి మల్లికార్జున వివరించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ పి. రాజాబాబు, భీమిలి ఆర్డీవో భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

5న శ్రీ నల్లకొండమ్మ అమ్మవారి గిరి ప్రదక్షిణ

విశాలాంధ్ర - నాతవరం: నాతవరం మండలం తాండవ జలాశయ దిగువ భాగాన ఉన్న తాండవ ఆయుకట్టు రైతుల ఇలవేల్పు అయిన శ్రీశ్రీశ్రీ నల్లకొండమ్మ అమ్మవారి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని ఈ నెల 5వ తేదీన నిర్వహిస్తున్నామని ఆలయ ప్రధాన ధర్మకర్త కూనిశెట్టి జోగిరాజు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాఘమాసంలో వచ్చే పౌర్ణమిని పురస్కరించుకొని ఈ అమ్మవారి ఆలయం వద్ద నుంచి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు.

షెడ్లను తొలగించాలి

విశాలాంధ్ర - మాకవరపాలెం: ప్రభుత్వ భూమిలో నిర్మించిన షెడ్లను వారం రోజుల్లో తొలగించాలని తహశీల్దార్ ప్రసాదరావు ఆక్రమణదారులను ఆదేశించారు. మండలంలోని జి.కోడూరులో ప్రభుత్వ భూమిలో పది షెడ్లను నిర్మించారు. దీంతో స్థానికులు ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు వచ్చి రెండు షెడ్లను తొలగించి మిగతా వాటిని వదిలేశారు. దీనిపై గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు జయరామ్ ఇటీవల స్పందనలో ఫిర్యాదు చేశారు. దీంతో తహశీల్దార్ ప్రసాదరావుతో పాటు ఇరిగేషన్ జేఇఇ రాజేష్ ఆక్రమణలను పరిశీలించారు. వారం రోజుల్లో ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు తొలగించాలని లేకుంటే షెడ్లను జేసిబితో తాము ధ్వంసం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ గోపాలకృష్ణ, డిటి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

నేడు శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపం ప్రారంభం

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 95వ వార్డు వేపగుంట సమీపంలోని వరలక్ష్మి నగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపాన్ని శనివారం ఉదయం మంత్రి గుడివాడ అమర్నాథ్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు తెలిపారు. శుక్రవారం కళ్యాణ మండపం వద్ద ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. అతిథులకు ఆహ్వానం, భోజన ఏర్పాట్లు కార్యకర్తలకు పురమాయించారు. ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ప్రత్యేక చొరవ తీసుకొని ఎంపీ నిధులు 30 లక్షలు, కలెక్టర్ ప్రత్యేక నిధులు 20 లక్షలు, కాపు కార్పొరేషన్ నిధులు కోటి పదిలక్షలు మంజూరు చేయించి కళ్యాణ మండపం నిర్మాణం పూర్తి చేయించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, మాజీమంత్రి అవంతి శ్రీనివాసరావు, వైసిపి జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు తదితర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు.

పల్లెల మణికంఠ స్వామికి ఘన సన్మానం

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఊహించని పరిణామాల మధ్య వైసీపీ ఎంపీటీసీ అయినప్పటికీ ఇండిపెండెంటు అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసి మండల పరిషత్ ద్వితీయ ఉపాధ్యక్షుడుగా ఏకగ్రీవంగా గెలుపొందిన మండలంలోని ఎస్.నర్సాపురం ఎంపీటీసీ పల్లెల మణికంఠ స్వామి వైసీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. తన గెలుపుకు కృషి చేసిన నాయకులకు పల్లెల మణికంఠ స్వామి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవవరపు సూర్యచక్రం, ఎంపీపీ ఇసరపు పార్వతి, వైస్ ఎంపీపీ ధనిశెట్టి మాధవి, వైసీపీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు, మత్స్యకార కార్పోరేషన్ డైరక్టర్ చోడిపిల్లి శ్రీనివాసరావు, ఇసరపు తాతారావు, పల్యాల లచ్చబాబు, ఎం.అశోక చక్రవర్తి, కేశనకుర్తి సత్తిబాబు, గోసల రమణ, ధనిశెట్టి మహేష్ తదితరలు పాల్గొన్నారు.

సంక్షేమ రధసారధి సీఎం జగన్ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర - జీకేవీధి: ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ రథసారధి అని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం జీకేవీధి మండలం దామనాపల్లి పంచాయతీ దొడ్డికొండ, బోర మామిడి, భీమవరం, కట్టపల్ల గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంట్లోనూ చదువుకున్న బిడ్డకు జగనన్న వసతి దీవెన, విద్యా దీవెన, ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథ కాలు అంది స్తున్న ట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ టీసీ శివరత్నం, ఎంపిపి బి.కుమారి, వైస్ ఎంపిపి సిహెచ్.ఆనందరావు, సర్పంచ్ కె.రామకృష్ణ, పాంగి కృష్ణారావు, ఎంపిటిసి భీమరాజు, కృష్ణమూర్తి, వి.ప్రసా ద్, వి.త్రిమూ ర్తులు, కంకపాటి గిరిబాబు, ఎంపిడిఒ ఉమామహేశ్వరరావు, ఎం.భగవంతరావు, ఐసిడిఎస్ పిఒ లక్ష్మీదేవి, ఏఒ మధుసూధనరావు పాల్గొన్నారు.

బాధితురాలు సాయిలక్ష్మి అండగా టీడీపీ

విశాలాంధ్ర - పాయకరావుపేట రూరల్: మండలంలోని పీఎల్‌పురం గ్రామానికి చెందిన వీఆర్వో భాధితురాలు అయినవిల్లి సాయిలక్ష్మిని మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత కలిసారు. సాయిలక్ష్మికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. వంగలపూడి అనిత మాట్లాడుతూ పథకాల అమలు కోసం అధికారుల వద్దకు వెళ్తే లైంగిక వేదింపులు గురవడం సిగ్గు చేటన్నారు. ఏడాదిగా తిరుగుతున్నా పథకాలు అమలు సక్రమంగా లేవనడానికి ఇదే నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, ఎంపీటీసీ మల్లపురెడ్డి రమాకుమారి, కొప్పిశెట్టి వెంకటేష్, పల్లా విలియంకేరి, వేములపూడి అప్పారావు, బోడపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక దిశలో గుర్తిస్తే క్యాన్సర్‌కి చెక్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ప్రాథమిక దిశలో క్యాన్సర్‌ను గుర్తిస్తే సులువుగా నయం చేయ వచ్చుని ఆరిలోవ అపోలో ఆస్పత్రి ఆంకాలిజిస్ట్ డాక్టర్ సుమన్ దాస్ తెలిపారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం పురస్కరించుకొని ఆరిలోవ అపోలో హాస్పిటల్‌లో నిర్వహించిన సదస్సులో వైద్యులు క్యాన్సర్ వ్యాధి నిరోధించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. మహిళలు రొమ్ము క్యాన్సర్‌కు స్క్రీనింగ్ పరీక్ష ద్వారా ప్రారంభదశలో గుర్తించవచ్చు అన్నారు. రొమ్ము క్యాన్సర్ 40 శాతం ప్రారంభ దశలో, 60 శాతం అడ్వాన్స్డ్ దశలో గుర్తించగలుగుతున్నామన్నారు. ఊపిరి తిత్తులు క్యాన్సర్ ప్రారంభ దశలో 20 శాతం మందిని తదుపరి 80 శాతం మంది గుర్తించగలుగుతున్నామన్నారు. ఈ సమావేశంలో ఆనకాలిజిస్ట్ డాక్టర్ సుమన్ దాస్, డాక్టర్ రమేష్ అలుమూరి, డాక్టర్ రాకేష్ రెడ్డి బోయ, డాక్టర్ చంద్ర కళ్యాణ్, డాక్టర్ ఆదిత్య నారాయణ్, డాక్టర్ జయశ్రీ పాల్గొన్నారు.

కళాతపస్వికి ఘన నివాళులు

విశాలాంధ్ర - అనకాపల్లి: స్థానిక గవరపాలెం పార్క్ సెంటర్ వద్ద ఉత్తరాంధ్ర నాగార్జున ఫ్యాన్స్ అధ్యక్షుడు సినీ అభిమానుల ఐక్య వేదిక అధ్యక్షులు మళ్ల సురేంద్ర ఆధ్వర్యంలో కె.విశ్వనాథ్ మృతి పట్ల నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకుడు పి.చందు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ బుద్ధ అప్పా రావు, ఆదారి రామకృష్ణ ఎస్. భాను చందర్ (అఖి) కుమార్, మళ్ల సూరి బాబు, లంగాల రాజు, కర్రి సుబ్రహ్మణ్యం, పి.వి.జగన్ మోహనరావు, భీమరశెట్టి శివయ్య, నరసింగరావు, తదితరులు పాల్గొని నివాళులు తెలిపారు. ఈ సందర్భంగా మళ్ల సురేంద్ర మాట్లాడుతూ తెలుగు సినిమా మరచిపోలేని సినిమాలని విశ్వనాథ్ అందించారని కొనియాడారు.

దేవీపట్నం: 1962 నుంచి ఆయన నిర్మించిన దాదాపు 35 సినిమాలలో ఎన్నో కళా ఖండాల నిర్మాణానికి కేంద్ర బిందువుగా నిలిచిన దేవీపట్నం గోదావరి నదీ తీరం వాసులతో కళా తపస్వి కె విశ్వనాథ్‌కు చక్కటి అనుబంధం ఉంది. గోదావరి నది ఒడ్డున ఆయన నిర్మించిన సూత్రధారులు, ఆపద్బాంధవుడు, సిరి సిరి మువ్వలు, స్వయం కృషి, శృతిలయలు, శంకరాభరణం వంటి ఎన్నో చిత్రాలు గోదావరి ఒడ్డున నిర్మించారు. గోదావరి నదీ సోయగాలు, పాపికొండల పచ్చటి ప్రకృతి అందాలను, గిరిజన గూడెంలను ఎంతో చక్కగా తన సినిమాల్లో చూపించిన విశ్వనాథ్‌ను మన్యం వాసులు మరువలేదు. తాజాగా కళాతపస్వి విశ్వనాథ్ ఇకలేరు అనే వార్త మన్యం వాసుల్లో విషాదం ను నింపింది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు కోరుతున్నారు.

హెచ్‌సీజీ క్యాన్సర్ ఆసుపత్రిలో క్యాన్సర్ దినోత్సవం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆరిలోవ హెల్త్ సిటీలో ఉన్న హెచ్‌సీజీ క్యాన్సర్ ఆసుపత్రిలో శుక్రవారం ఉదయం క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాల్డ్ అండ్ బోల్డ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ప్రారంభించారు. క్యాన్సర్ చికిత్స కారణంగా రోగుల్లో జుత్తు కోల్పోయి మానసికంగా బాధపడుతుంటారని, అట్టి వారికి అండగా డోనర్ నుండి సేకరించిన వెంట్రుకలతో విగ్గులు తయారుచేసి అందిస్తామని ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఆదిత్య కౌర తెలిపారు. క్యాన్సర్ దినాన్ని పురస్కరించుకొని అధిక ప్రజలు తల వెంట్రుకలను దానం చేయడం హర్షదాయకమన్నారు. ఈ కార్యక్రమం వింగ్స్ ఫర్ లైఫ్ ఎన్జీవో న్యాచురల్ సెలూన్ భాగ్యస్వామ్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం , రోగులు పాల్గొన్నారు.

గిరిజనులకు చోటు లేకుండా హెచ్చరిక బోర్డులా...!

విశాలాంధ్ర - హుకుంపేట: గిరిజన ప్రాంతంలో గిరిజనులకు చోటు లేకుండా రెవిన్యూ శాఖ అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయటం సరికాదని మండల అఖిలపక్ష నేతలు పేర్కొన్నారు. శుక్రవారం మండల రెవిన్యూశాఖాధికారులు గిరిజనులు నిర్మాణాలు చేస్తున్న దుకాణాలకు హెచ్చరిక లు జారీ చేసి బోరులు ఏర్పాట్లు చేసే అధికారం ఎవరు ఇచ్చారని అన్నారు. గిరిజనేతరులు విచ్చల విడిగా నిర్మాణాలు చేస్తుంటే ఎందుకు బోర్డులు వేయలేదని ప్రశ్నించారు. మోదకొండమ్మ గుడి నుంచి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల వరకు అక్రమ నిర్మాణాలు గిరిజననేతరులు చేస్తున్నప్పటికీ వాటిపై చర్యలేవి అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎస్.కొండలరావు, గిరిజన సంఘం మండల కార్యదర్శి టి.కృష్ణారావు, టీడీపీ నాయకులు లక్ష్మయ్య, కొండబాబు, అప్పలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లు ఆక్రమించొద్దు..పార్కింగ్ స్థలాల్లో నిర్మాణాలు వద్దు

విశాలాంధ్ర - పీఎం పాలెం: మధురవాడ ప్రాంతంలో ఫుట్‌పాత్‌లపై, కార్ పార్కింగ్‌పై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు జీవీఎంసీ జోన్ 2 టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు. దీనిపై గత వారం రోజుల నుండి జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది జోన్2 పరిధిలోని ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం స్థానిక మిధులాపురి వుడా కాలనీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఫుట్ పాట్‌లు ఆక్రమణ చేసిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని, ఉన్న అక్రమణాలను త్వరలోనే తొలగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిసిపి సురేష్, ఎసిపి రఘునాథరావు, టిపిబిఓ హేమంత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉగాదికి 56 వేల గృహాలు సిద్ధం: హౌసింగ్ పీడీ

విశాలాంధ్ర - కె.కోటపాడు: ఉగాదికి రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల గృహప్రవేశాలు జరగాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లాలో 56వేల గృహాలు సిద్ధం చేస్తున్నట్లు గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కూర్మి నాయుడు తెలిపారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్మిస్తున్న జగనన్న ఇళ్లను డిఈ శామ్యూల్ రాజుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ జిల్లాకు 330 కోట్ల రూపాయలు విడుదల అయ్యాయని అన్నారు. ఇళ్ల లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా వెంట వెంటనే బిల్లులు మంజూరు చేస్తున్నామని అన్నారు. 60 వేల బస్తాలు సిమెంటు , 130 టన్నుల ఐరన్ సిద్ధంగా ఉందని అలాగే ఇసుక కొరత లేకుండా చూస్తున్నామని అన్నారు.

కే కోటపాడు మండలంలో 95% గ్రౌండ్ లెవెల్ పూర్తి చేసుకుని నిర్మాణాలు సాగుతున్నాయని అన్నారు. ఉగాది నాటికి పూర్తి చేయించడానికి తమ సిబ్బంది తీవ్రంగా కృషి చేస్తున్నట్లు ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఆయన వెంట డిఇ శామ్యూల్ రాజు, ఏఈ రవిబాబు , హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

విశాలాంధ్ర - పాడేరు: గిరిజన ప్రాంత సమస్యలపై స్పందించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంతాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం స్పందన కార్యక్రమంలో అల్లూరి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్టు ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ 1/70 అమలులో ఉన్న 5వ షెడ్యూల్ భూభాగంలో జగనన్న శాశ్వత భూహక్కులో భాగంగా జరుగుతున్న సర్వేలో ఆదివాసీలకు మాత్రమే సర్వే చెయ్యాలని గిరిజనేతరులకు సర్వే చేయరాదని కలెక్టర్‌కు విన్నవించారు. ఏజెన్సీలో ఎక్కడైనా 1/70 అమలులో ఉందని దానిని తిరస్కరించి సర్వే చేస్తే కోర్టు ధిక్కరణ కేసు నమోదు చెయ్యడానికి కోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అరకు కన్వీనర్ కొర్ర మల్లమ్మ, మండల కార్యదర్శి సమర్డి నాగరాజు, అనంతగిరి కన్వీనర్ సీదరి సుబ్బన్, వెంకటరావు, పైనంపదు నుండి ఎస్‌బి ఆదాము, ఎస్.గంగన్న, వి.సుందరరావు, వార్డు మెంబర్ కిల్లో రామన్న, కిల్లో ధనురాజాయ్, లువబు రవికుమార్, రాజేంద్రకుమార్, లువబు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మన్యంకొండ జాతర ఏర్పాట్లపై సమావేశం

విశాలాంధ్ర - చింతూరు: ఆంధ్ర ఒడిషా రాష్ట్రాల గిరిజనుల ముఖ్య పండుగ ముత్యాలమ్మ తల్లి(బడాయాత్ర) జాతర ఈ నెల 27న జరగనున్న సందర్భంగా ఇరు రాష్ట్రాల అధికారులు, జాతర కమిటీ సభ్యులు శుక్రవారం ఒడిషా లోని మల్కన్‌గిరిలో సమావేశం నిర్వహించారు. మల్కనగిరి సబ్ కలెక్టర్ అక్షయ్ కుమార్, ఎమ్మెల్యే అజిత్ కుమార్ ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. వేలాది మంది భక్తులు పాల్గొనే ఈ జాతర జరిగే పొల్లూరు జలపాతం వద్ద ఏర్పాట్లు అలాగే సీలేరు నది వద్ద అమ్మవారు పడవ దాటే ప్రదేశంలో శుభ్రత, శానిటైజేషన్, తదితర ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే భక్తుల కోసం భోజన సదుపాయాలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో చింతూరు ఎంపీడీఓ రవిబాబు, మోతుగూడెం ఏపీ జెన్‌కోకు సంబంధించి సివిల్ ఏడీఈ కొండలరావు, మోతుగూడెం పోలీసుశాఖకు సంబంధించి ఏఎస్ఐ రాజేశ్వరరావు, జాతర కమిటీ సభ్యులు మల్లికార్జున, వరప్రసాద్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకే ప్రభుత్వాల ప్రయత్నం

విశాలాంధ్ర - చింతపల్లి: కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని సిపిఎం పార్టీ, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామ్రేడ్ వి మధు అన్నారు. మండలంలోని గొంది పాకల పంచాయతీ ఎర్రవరం గ్రామంలో సిపిఎం పార్టీ హైడ్రోపవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక ఉద్యమ కమిటీ కన్వీనర్ బోనంగి చిన్నయ్య పడాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక ఉద్యమానికై చలో ఎర్రవరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన (మధు) మాట్లాడుతూ గిరిజన చట్టాలు, హక్కులను కాలరాస్తు ప్రాజెక్టుల పేరుతో మన్య ప్రాంతాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు రచిస్తున్నాయని అందులో భాగమే అల్లూరి జిల్లాలో పవర్ ప్రాజెక్టుల నిర్మాణ అనుమతులు అన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతులు ఇచ్చి గిరి గ్రామాలు కనుమరుగయ్యే పరిస్థితికి కారకలవుతున్నారని ఈ నియంత్రత్వ నిర్ణయాల వలన 17 వేల ఎకరాలలో సుమారు 100 గ్రామాల్లో గిరిజనులు నిర్వాసితులు అయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సాగిన వరలక్ష్మి, ఎర్ర బొమ్మల ఎంపీటీసీ సభ్యుడు ఎస్ సత్తిబాబు, గిరిజన సంఘం నాయకులు అప్పలనరస, పాంగి ధనుంజయ్, అధిక సంఖ్యలో ఆయా ప్రాంత గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

వంట గ్యాస్ లీకై మంటలు

విశాలాంధ్ర - యలమంచిలి: పట్టణంలో ప్రధాన రహదారి పక్కన గల తిను బండారాల తోపుడుపై ఆహార పదార్థాలు తయారు చేస్తున్న సమయంలో ఒక్కసారిగా గ్యాస్ లీకైన ఘటనశుక్రవారం చోటు చేసుకుంది. ఈ ఘటనపై ఫైర్ సిఐ తెలిపిన వివరాల ప్రకారం యలమంచిలి మున్సిపాలిటీ ప్రధాన రహదారిపై పాత ఎస్‌బీఐ వద్ద ఆదిలక్ష్మి అనే మహిళ బజ్జీల దుకాణం గత కొంతకాలంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం రోజు మాదిరిగానే అమ్మకానికి ఆహార పదార్థాలు గ్యాస్ స్టవ్‌పై తయారు చేస్తున్నప్పుడు గ్యాస్ లీకై ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పినట్టు స్థానికులు తెలిపారు. సుమారు రూ.10 వేలు నష్టం వాటిల్లినట్టు ఫైర్ సిఐ రాంబాబు మీడియాకు తెలియజేశారు.

త్వరలో జీసీసీ పెట్రోల్ బంకు ప్రారంభం

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: త్వరలో రాజవొమ్మంగిలో జీసీసీ ద్వారా పెట్రోల్ బంకు ప్రారంభిస్తామని జీసీసీ డీఎం పార్వతీశ్వరరావు తెలిపారు. సాధారణ తనిఖీలో భాగంగా రాజవొమ్మంగి వచ్చిన ఆయన సేల్స్ మేన్స్, డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇప్పటికే అడ్డతీగల, రంపచోడవరంలో అత్యాధునిక విధానంలో ప్రారంభించామని తెలిపారు. అలాగే ఈ సంవత్సరం నుండి కొండ చీపుర్లను తక్కువ ధరకే అందుబాటులో వుంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిసిసి మేనేజర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

బాల్యవివాహాన్ని అడ్డుకున్న ఐసీడీఎస్ అధికారులు

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండలంలో గుట్టు చప్పుడు కాకుండా బాల్య వివాహం జరుగుతుందనే సమాచారం తెలుసుకున్న స్థానిక ఐసిడిఎస్ పీఓ రాజేశ్వరి తన సిబ్బందితో వెళ్లి బాల్య వివాహాన్ని నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక విలేకరులతో సీడీపీఓ సమరెడ్డి రాజేశ్వరి మాట్లాడుతూ మారుమూల లక్ష్మీపురం పంచాయతీ కెందుగూడ గ్రామానికి చెందిన కిల్లో బిస్సు(15) సంవత్సరాలు సుత్తి గూడ గ్రామానికి చెందిన వంతల రోహిళ 17 సంవత్సరాల 9 నెలలు వీరికి ఇరు కుటుంబ సభ్యులు బాల్య వివాహం జరుపుతున్నట్లు తెలుసుకొని వెళ్లి అడ్డుకుని వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సత్యనారాయణమ్మ, అంగన్వాడీ కార్యకర్త దేవి, మహిళా పోలీస్ గీర్వాణి నర్సమ్మ పాల్గొన్నారు.

పైపులైను ప్రారంభించిన సర్పంచ్

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: మండలంలోని రేఖపల్లి పంచాయతీలో గల ఉమ్మడివరం గ్రామంలో జోగారావు ఇంటి దగ్గర నుండి 50 మీటర్లు పైపులైన్‌ను సర్పంచ్ పూనం సరోజిని శుక్రవారం ప్రారంభించారు. పనుల పురోగతిని

పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్య ఉండకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో పూనం సత్యనారాయణ, చిక్కాల రామారావు, కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను నియమించాలి

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండలంలో వనుగుమ్మ పంచాయతీ కేంద్రంలో జీపిఎస్ పాఠశాలలో 59 మంది విద్యార్థిని విద్యార్థులుండగా ఒక్కరే ఉపాధ్యాయులు వలన విద్యార్థులకు సరైన విద్య అందడం లేదని మండల సిఐటియు మండల కార్యదర్శి కె.శంకర్రావు అన్నారు. శుక్రవారం ఆయన జిపిఎస్ పాఠశాలను సందర్శించినప్పుడు 59 మంది విద్యార్థులు పాఠశాలలో విద్య నేర్పిస్తున్న ఒకే ఒక ఉపాధ్యాయురాలు ఉండడంతో ఇంతమంది విద్యార్థులకు ఎలా విద్యాబుద్ధులు అందుతాయి అని ఆయన విచార వ్యక్తం చేశారు. ఇక్కడ ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేవారని వేరొక చోట డిప్యూటేషన్‌పై వెళ్లిపోవడంతో ఉపాధ్యాయురాలు అత్యవసర పరిస్థితులు సెలవు పెట్టుకుంటే విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉపాధ్యాయులను నియమించాలని కోరారు.

భోడేశ్వరస్వామి మహోత్సవం

విశాలాంధ్ర - జికెవీధి: జికెవీధి మండలం పెద వలస పంచాయతీలో శ్రీశ్రీ స్వయంభు భోడేశ్వరస్వామి తీర్థ మహోత్సవానికి ఎస్టీ కమిషన్ సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు హాజరై భోడేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వం నుండి వెలసిన స్వయం భు భోడేశ్వరస్వామిని దర్శించుకొని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

అప్పన్నను దర్శించుకున్న మాజీ మంత్రి

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారిని టీడీపీ మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి ముందుగా కప్పస్తంభము ఆలింగనం తదుపరి స్వామి వారి దర్శనం అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనం చేయించి ఆలయ ఇన్స్పెక్టర్ కనకరాజు స్వామివారి ప్రసాదాలను అందజేశారు

అక్రమ అరెస్టులను ఖండించిన యూటీఎఫ్

విశాలాంధ్ర - ఆనందపురం: సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ యూటీఎఫ్ తలపెట్టిన సంకల్ప దీక్షను భగ్నం చేసి అక్రమ అరెస్టులకు పాల్పడుతున్న ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు అనందపురం మండల యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కిరణ్ కుమార్, సత్యనారాయణలు ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ గన్నవరం దగ్గర ధర్మస్థలిలో యుటిఎఫ్ తలపెట్టిన సంకల్ప దీక్షను భగ్నం చేయడం తగదన్నారు. యూటీఎఫ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, తాడానా అప్పారావు, జిల్లా కోశాధికారి టి.ఆర్.అంబేద్కర్, సిపిఎస్ జిల్లా కన్వీనర్ ఉప్పాడ రాము తదితరులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

హెల్మెట్ వినియోగంపై అవగాహన

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్: జాతీయ రహ దారి భద్రతా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం యలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె.గఫూర్ రేగు పాలెం ప్రధాన కూడలి వద్ద వాహన చోదకులకు అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపడం వల్లనే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరు గుతున్నాయని చెప్పారు. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహన చోదకులకు హెల్మెట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై ఈశ్వర్రావు, ట్రాఫిక్ సిబ్బంది, మహిళా పోలీసులు కుమారి, పరమేశ్వరి, దేవి తదితరులు పాల్గొన్నారు.

రేవుపోలవరం జాతర ఏర్పాట్లపై సమీక్ష

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని రేవుపోలవరం గ్రామంలో మాఘ పౌర్ణమి జాతర ఏర్పాట్లపై అధికారులు సమీక్ష నిర్వహించారు. పోలీసు బందోబస్తు ఏర్పాటును నర్సీపట్నం డిఎస్పీ కె. ప్రవీణ్ కుమార్ పరిశీలించి నక్కపల్లి సిఐ వి.నారాయణరావు, ఎస్సై ప్రసాదరావులకు పలు సూచనలు చేశారు. అలాగే ఎంపీడీఓ రామచంద్రమూర్తి అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డీ సత్యనారాయణ, ఎఇలు దుర్గశంకర్, శ్రీనివాస్, సర్పంచ్ మల్లే లోవరాజు, వైసీపీ నాయకుడు చోడిపల్లి గోవిందు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన డీడీ

విశాలాంధ్ర - దేవీపట్నం: రంపచోడవరంలోని ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణా కళాశాలలో 2022-23 విద్యా సంవత్సరంలో మూడో సెమిస్టర్ పరీక్షలలో కళాశాల నుంచి 35మంది పరీక్షలకు హాజరు కాగా 35 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించటం పట్ల ప్రిన్సిపాల్ ఎమ్.చినబాబును అధ్యాపక బృందంను విద్యార్థులను గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సిహెచ్. శ్రీనివాసరావు అభినందించారు.

లోన్ యాప్‌లపై అవగాహన



విశాలాంధ్ర - కొయ్యూరు: లోన్ యాప్‌ల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా వ్యవహరించాలని కొయ్యూరు ఎస్సై రాజారావు సూచించారు. మండలంలోని ఎం.మాకవరం పంచాయతీ పనసలపాడు గ్రామస్తులతో సమావేశమైన ఎస్ఐ రాజారావు మాట్లాడుతూ గ్రామస్తులు చిన్న చిన్న మనస్పర్థలు, తగాదాలు వస్తే దాడులకు, కొట్లాటలకు పాల్పడరాదని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు ఆపదలు వస్తే ఆదుకునేందుకు పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని, కానీ కష్టాలను కొని తెచ్చుకోవద్దని హితవు పలికారు.

ధాన్యం కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర - దేవీపట్నం: కష్టించి పండించిన పంట అమ్ముకునే అవకాశాలు లేక రైతులు గగ్గోలు పెడుతున్నారు. ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలు ద్వారా కొనుగోలు చేసే టార్గెట్లు జనవరి నెలతో పూర్తి అయిందని మళ్లీ అనుమతులు వస్తే కానీ ధాన్యం కొనుగోలు చేపట్టలేమని రైతు భరోసా కేంద్రాలలో చెబుతున్నారని మరి చేతికొచ్చిన పంటను అమ్ముకోవడం ఎలా అని రైతులు కేతమళ్ళ వీరపందు, జొన్నల సూరిబాబు, వాకలపూడి కృష్ణ, చెదల దుర్గా రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసేది ఎప్పుడో చెప్పాలని కోరుతున్నారు.